

2 లో

## 28వ వార్డులో 'డ్రై డే' అవగాహన కార్యక్రమం




# సంగారెడ్డి మెదక్

శనివారం 19 సెప్టెంబర్ 2026 www. praja jyothi news.com పేజీలు:07


# నర్సాపూర్ లో 22A భూముల అంశంపై మీడియా సమావేశం

- మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్
- నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి రాజి రెడ్డి






**నర్సాపూర్ 18 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి)**

నియోజకవర్గ కేంద్రమైన నరసాపురం పట్టణంలో శుక్రవారం నాడు 22 ఏ భూముల అంశంపై సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధరణి పేరుతో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బీఆర్ఎస్ నాయకులు లక్షల కోట్ల విలువైన భూములను కాజేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా రికార్డులతో సహా వివరించారని తెలిపారు. 22–ూ నిషేధిత భూముల జాబితా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చింది కాదని,గత ప్రభుత్వాల కాలంలో అమల్లోకి వచ్చిన భూ చట్టాల ప్రకారమే ఈ నిషేధిత జాబితా కొనసాగుతోందని వారు స్పష్టం చేశారు.

మిగతా 2 లో

# తక్షణమే మున్సిపల్ కార్మికులకు జీతాలు చెల్లించాలి



## - సిఐటియు జిల్లా నేత రవీందర్ చారి - నాలుగో రోజుకు చేరిన మున్సిపల్ కార్మికుల రిలే దీక్షలు

**జిన్నారం(ప్రజాజ్యోతి)**

ప్రభుత్వం జిన్నారం మున్సిపల్ కార్మికులకు నెలల తరబడిగా జీతాల చెల్లించకపోవడంతో పోరుబాట పట్టాల్సి వచ్చిందని జిన్నారం మండల సిఐటియు సంగారెడ్డి జిల్లా నేత కే రవీందర్ చారి అన్నారు. మండల కేంద్రమైన జిన్నారంలో సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు నిర్వహిస్తున్న రిలే దీక్ష శిబిరాన్ని శుక్రవారం సందర్శించి ఆయన సంఘీభావం ప్రకటించారు. నేటికీ నాలుగు రోజులకు మున్సిపల్ కార్మికుల సమ్మె రిలే దీక్షల రూపంలో కొనసాగుతున్న సమస్యకు పరిష్కారం ఎప్పుడు లభిస్తుందని ప్రశ్నించారు. నెలల తరబడిగా మున్సిపల్ కార్మికులకు జీతాలు అందకపోవడంతో జిన్నారంలో రిలే నిరాహార దీక్షలకు దిగాల్సి వచ్చిందన్నారు. గడిచిన ఐదు నెలలుగా జీతాలు అందక మున్సిపల్ కార్మికులు వీధుల పాలు కావాల్సి వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికార యంత్రాంగం స్పందించి వెంటనే మున్సిపల్ కార్మికులకు జీతాలు అందేలా చూడాలని సిపినేత కే. రవీందర్ చారి డిమాండ్ చేశారు. మున్సిపల్ జీవో ప్రకారం కార్మికులకు 16600 నెలవారి జీతాలు చెల్లించాలని కోరారు.

మిగతా 2 లో

ప్రజాజ్యోతి

శనివారం 19 సెప్టెంబర్ 2026

# 28వ వార్డులో 'డ్రై డే' అవగాహన కార్యక్రమం

మొదటిపేజీ తరువాయి

మెదక్ (ప్రజా జ్యోతి)

మెదక్ మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డులో దోమల నివారణ మరియు సీజనల్ వ్యాధుల అరికట్టే లక్ష్యంతో 'శుక్రవారం – డ్రై డే' ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డు ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాల పరిశుభ్రత ఎంతో అవసరమని కౌన్సిలర్ ఇప్ప అఖిల భరత్ కుమార్ పిలుపునిచ్చారు.







**అవగాహన ముఖ్యాంశాలు:**

నిల్వ నీటి తొలగింపు ఇళ్లలోని కూలర్లు, పాత టైర్లు, కొబ్బరి బొండాలు, పూల కుండీలు మరియు ఓపెన్ ట్యాంకుల్లో నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు ఖాళీ చేయాలని సూచించారు.వ్యాధుల నివారణ: పరిసరాల్లో నీరు నిలిచి ఉంటే డెంగ్యూ, మలేరియా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు పెరుగుతాయని హెచ్చరించారు.వారానికి 10 నిమిషాలు: ప్రతి శుక్రవారం కనీసం 10 నిమిషాల సమయాన్ని కేటాయించి, మన ఇంటి పరిసరాలను పరిశీలించి శుభ్రం చేసుకోవాలని కోరారు."మన ఆరోగ్యం – మన బాధ్యత" అనే నినాదంతో 28వ వార్డును దోమల రహిత, పరిశుభ్రమైన వార్డుగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని కౌన్సిలర్ ఇప్ప అఖిల భరత్ కుమార్ విజ్ఞప్తి చేశారు. వార్డు ప్రజల సహకారంతోనే ఆరోగ్యకరమైన సమాజం సాధ్యమవుతుందని తెలియజేశారు.

---

# తక్షణమే మున్సిపల్ కార్మికులకు జీతాలు చెల్లించాలి

మొదటిపేజీ తరువాయి

అధికార యంత్రాంగానికి పలుమార్లు విజ్ఞప్తులు కూడా చేసిన పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారడం మున్సిపల్ కార్మికుల పాలిట శాపంగా మారింది అంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రిలే దీక్షల శిబిరంలో సిఐటియు జిల్లా నేత కె.రవీందర్ చారి, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిన్నారం మున్సిపల్ కమిటీ అధ్యక్షులు, ఎస్. నర్సింలు, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, ట్రెజరర్ కృష్ణ, అడ్వైజర్ నవీన్, ఉపాధ్యక్షులు భాస్కర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ శేఖర్, జాయింట్ సెక్రెటరీ శ్రీనివాస్, సంతోష, సాలమ్మ, అనిత, బాల నర్సమ్మ, కృష్ణ, నర్సింలు, బిక్షపతి, స్వరూప, కంసమ్మ, చంద్రయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు



# నర్సాపూర్ లో 22ఏ భూముల అంశంపై మీడియా సమావేశం

మొదటిపేజీ తరువాయి

22–ఏ నిషేధిత జాబితాలో ఉన్న నిజమైన హక్కుదారుల భూముల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.ఈ విషయంలో హక్కుదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.అవసరమైన చోట సర్వే నంబర్లకు బై–నంబర్లు కేటాయించి, నిజమైన హక్కుదారుల భూములను గుర్తించి వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని వెల్లడించారు. నిజమైన హక్కుదారులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం పనిచేస్తోందని, 22–ఏ భూముల విషయంలో ప్రజలు వాస్తవాలను తెలుసుకోవాలని అన్నారు.ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి రాజకీయంగా నాటకాలు,డ్రామాలు ఆడుతున్నారని, వాటిని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని వారు విమర్శించారు.పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం నర్సాపూర్ నియోజకవర్గానికి ఏం చేసిందో చెప్పాలని కాంగ్రెస్ నేతలు ప్రశ్నించారు.బీఆర్ఎస్ పాలనలో దోచుకోవడం,దాచుకోవడం తప్ప ప్రజలకు ఉపయోగపడే విధంగా పాలన సాగలేదని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపాల్ చై






# బాలికను వేధించిన నిందితుడికి 2 ఏళ్ల జైలు శిక్ష

## - ప్రత్యేక పోక్సో కోర్టు తీర్పు వెల్లడి

## - పూర్తి వివరాలు తెలిపిన మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్

**మెదక్ (ప్రజాజ్యోతి) రూ.20 వేల జరిమానా**

బాలికను వెంటాడుతూ, బెదిరింపులకు పాల్పడిన పోక్సో కేసులో నిందితుడికి ప్రత్యేక పోక్సో కోర్టు రెండేళ్ల జైలు శిక్షతో పాటు రూ.20,000 జరిమానా విధించినట్లు మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ తెలిపారు.

**కేసు వివరాలు:**

మెదక్ పట్టణానికి చెందిన రాహుల్ అనే వ్యక్తి 17 ఏళ్ల బాలికను వెంటాడుతూ, తనతో మాట్లాడకపోతే చనిపోతానంటూ బెదిరింపులకు పాల్పడ్డాడు. బాలికతో దిగిన ఫోటోను వాట్సాప్ స్టేటస్, డీపీగా పెట్టుకుని 'నా భార్య' అని రాసి వేధింపులకు గురిచేశాడు.
ఈ వేధింపుల కారణంగా తీవ్ర మనస్తాపానికి గురైన బాలిక హాని చేసుకునే ప్రయత్నం చేసింది.

**విచారణ మరియు తీర్పు:**

ఈ ఘటనపై అప్పటి మెదక్ టౌన్ సీఐ మధు 2022 అక్టోబర్‌లో కేసు నమోదు చేసి సమగ్రంగా దర్యాప్తు నిర్వహించారు. అనంతరం ఎస్ఐ మల్లారెడ్డి పూర్తి సాక్ష్యాధారాలతో ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. కేసు విచారణలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాలయ్య బలమైన వాదనలు వినిపించారు.
పోలీసులు సమర్పించిన సాక్ష్యాధారాలను పరిశీలించిన ప్రత్యేక పోక్సో కోర్టు న్యాయమూర్తి ఆర్.ఎం. సుభావాలి నిందితుడిని దోషిగా నిర్ధారిస్తూ రెండేళ్ల జైలు శిక్ష, రూ.20,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.

**ఎస్పీ హెచ్చరిక:**

ఈ సందర్భంగా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ.. మహిళలు,




బాలికల భద్రతకు పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. బాలికలను వేధించడం, వెంటాడడం, బెదిరించడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాధితులు భయపడకుండా వెంటనే తల్లిదండ్రులు లేదా పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కేసులో లైజనింగ్ అధికారులు ఎస్సై విటల్ కానిస్టేబుల్ కృష్ణ గౌడ్ సిడిఓ రామయ్య లీగల్ అడ్వైజర్ శ్వేత సహకరించారని ఎస్పీ తెలిపారు కేసు దర్యాప్తు విచారణలో సమర్థవంతంగా పనిచేసిన పోలీసు అధికారులు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# విద్యుత్ షాక్‌తో మహిళా రైతు దుర్మరణం

**మెదక్ (ప్రజా జ్యోతి)**

మహిళా రైతు తాగునీటి కోసం వెళ్లి ప్రమాదవశాత్తు బోరుబావిపై పడి విద్యుత్ షాక్‌కు గురై ఓ మహిళా రైతు మృతి చెందిన విషాద సంఘటన పాపన్నపేట మండలం చీకోడ్ గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసుల వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బద్దం శోభారాణి (51) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. గురువారం తన వ్యవసాయ క్షేత్రంలో పనులు చేసేందుకు వెళ్లిన శోభారాణి రోజంతా వ్యవసాయ పనులు చేశారు. పని చేసి అలసిపోవడంతో గొంతు తడుపుకునేందుకు తాగునీటి కోసం సమీపంలోని మరో వ్యక్తికి చెందిన వ్యవసాయ క్షేత్రంలోని బోరుబావి వద్దకు వెళ్లారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు బోరుబావిపై పడటంతో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.



# గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించాలి

**మెదక్( ప్రజా జ్యోతి)**



పెద్ద శంకరంపేట మండలం కట్టెల వెంకటాపూర్ పరిధిలోని నవరాత్రి ఉత్సవాలు ఎంతో వైభవంగా ఆధ్యాత్మిక సుస్వాంతో కొనసాగు తున్నాయి గ్రామాల్లో పట్టణంలో తేడా లేకుండా వీధి వీధినా వెలిసిన విఘ్నేశ్వరుని మండపాలు భక్తుల ప్రగణంలో భజన భక్తితో పూజ కార్యక్రమాలు భక్తుల సమర్పణ భక్తులు స్వామి వారికి కొబ్బరి కాయలు కొడుతూ నిత్య నైవేద్యాలు సమర్పిస్తూ తమ ముక్కు బడులను చెల్లించుకుంటున్నారు ప్రత్యేక ఆకర్షణలు నిర్వహిస్తున్నారు పోలీస్ వ్యవస్థ సమన్వయం శాంతిభద్రతలతో పరిరక్షణలో భాగంగా మండల పోలీస్ యంత్రాంగం మరియు మండపాల కమిటీల మధ్య ఉత్తమ సమన్వయం కొనసాగుతుంది ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.



# హత్నూర లో దళిత జర్నలిస్టుల ఫోరం కరపత్రం ఆవిష్కరణ

**హత్నూర 18 సెప్టెంబర్**

**(ప్రజాజ్యోతి)**



అక్టోబర్ 2026 న సంగారెడ్డిలో నిర్వహించనున్న దళిత జర్నలిస్టుల ఫోరమ్ (డజీఫ్) 11వ రాష్ట్ర మహాసభల కరపత్రిక ను శు క్రవారం నాడు హత్నూర మండల పరిషత్ కార్యాలయంలో తహసీల్దార్ ఫర్హీన్ షేక్, ఇంచార్జ్ ఎంపీడీవో మహమ్మద్ యూసుఫ్,ఎస్సై శ్రీధర్ రెడ్డి లు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా దళిత జర్నలిస్టుల ఫోరమ్ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు తలారి యాదగిరి మాట్లాడుతూ దళిత జర్నలిస్టులు నిత్యం ప్రభుత్వాలకు ప్రజలకు వారధిగా సేవలు అందిస్తున్నప్పటికీ ఎలాంటి సంక్షేమ పథకాలకు నోచుకోవడం లేదని అన్నారు. వర్కింగ్ దళిత జర్నలిస్టులకు ప్రభుత్వం అభయహస్తం కింద రూ:12లక్షలు,హెల్త్ కార్డులు,ఇల్లస్థలాలు,ఇండ్లు మంజూరు చేయాలి అన్నారు.నిజాయితీగా వృత్తికి న్యాయం చేస్తున్నా దుర్భర జీవనంలో కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. సంగారెడ్డిలో జరుగు రాష్ట్ర 11 వ మహాసభలలో దళిత జర్నలిస్టుల సంక్షేమ పథకాలను అమలు చేయాలన్న డిమాండ్లు ప్రవేశపెట్టనున్నామని అన్నారు.జిల్లాలోని ప్రతి దళిత జర్నలిస్టు మహాసభలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవదాస్,ఉమ్మడి మెదక్ అధ్యక్షులు రేపాక విజయ్ రాజు, జిల్లాకమిటి సలహాదారు మీనంపల్లి కిషన్ రావు,జిల్లాకార్యదర్శి ముక్కగళ్ళ యాదన్న ,కార్య వర్గ సభ్యులు పరమేశుల కృష్ణ ,ఆవుల మల్లేశం తదితరులు ఉన్నారు.



# మెదక్ జిల్లా వ్యాప్తంగా ఆధ్యాత్మిక శోభతో

# వినాయక నవరాత్రి ఉత్సవాలు





మెదక్ (ప్రజాజ్యోతి)

మెదక్ జిల్లా పరిధిలోని అన్ని మండలాల్లో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఎంతో వైభవంగా, ఆధ్యాత్మిక ఉత్సాహంతో కొనసాగుతున్నాయి. గ్రామాలు, పట్టణాలు తేడా లేకుండా వీధి వీధినా వెలసిన విఘ్నేశ్వరుడి మండపాలు భక్తుల కోలాహలంతో ప్రాంగణాలుగా మారాయి.



**పూజా కార్యక్రమాలు - భక్తుల సమర్పణ:**

కుంకుమ పూజలు & దీపారాధనలు పూల పూజలు అర్చనలలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొంటూ నిత్యం ప్రత్యేక కుంకుమ అర్చనలు, లలితా సహస్రనామ పారాయణాలు మరియు దీపారాధన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.భక్తులు స్వామివారికి కొబ్బరికాయలు కొడుతూ, నిత్య నైవేద్యాలు సమర్పిస్తూ తమ మొక్కుబడులను చెల్లించుకుంటున్నారు.

**ప్రత్యేక ఆకర్షణలు & అన్న ప్రసాదాలు:**

లక్కీ డ్రాలు & తులం వెండి అనేక మండపాల నిర్వాహకులు భక్తులను ప్రోత్సహించేందుకు లక్కీ డ్రాలు నిర్వహిస్తూ విజేతలకు తులం వెండి నాణాలు, లక్కీ లడ్డూలను బహుమతులుగా అందజేయడానికి ఏర్పాటు చేస్తున్నారు నవరాత్రుల తర్వాత నిమజ్జనం రోజు ఈ లక్కీ డ్రా లు నిర్వహించడం జరుగుతుంది.

**మహా ప్రసాదం:**



ప్రతీ మండపం వద్ద భక్తుల కోసం రోజూ విరివిగా అన్న ప్రసాద వితరణ ఏర్పాట్లు చేస్తున్నారు.




**పోలీస్ వ్యవస్థ సమన్వయం:**

శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా పోలీస్ యంత్రాంగం మరియు మండపాల కమిటీల మధ్య ఉత్తమ సమన్వయం కొనసాగుతోంది. సిసి కెమెరాల ఏర్పాటు, రద్దీ నియంత్రణ, మరియు నిమజ్జన ఊరేగింపుల రూట్‌లపై పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచుతూ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పటిష్ట చర్యలు చేపట్టారు.మొత్తంగా భక్తిశ్రద్ధలు, అన్నదానాలు, మరియు సాంస్కృతిక కార్యక్రమాలతో మెదక్ జిల్లా అంతటా గణేష్ నవరాత్రులు అత్యంత దిగ్విజయంగా, శోభాయమానంగా సాగుతున్నాయి.

# ఐదవ రోజు.. విఘ్నేశ్వరుని సన్నిధిలో వసంతో సేవా కార్యక్రమం

## - ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు

**జహీరాబాద్, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి న్యూస్)**

వినాయక చవితి వేడుకల్లో భాగంగా ఐదో రోజు ఏర్పాటు చేసిన గణనాథుని మండపాన్ని సందర్శించిన ఎమ్మెల్యే మరియు టిఆర్ఎస్ నాయకులు జహీరాబాద్ పట్టణం 25వ వార్డు కౌన్సిలర్ జాకీర్, విజేందర్ రెడ్డి ఆహ్వానం మేరకు వినాయకుడి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్ రావు విఘ్నాలను తొలగించి, విజయాలను ప్రసాదించే శ్రీ గణనాథుని కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షిస్తూ ఈ సందర్భంగా మండపంలో విఘ్నేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వామివారి దివ్య ఆశీస్సులతో పట్టణ ప్రజలందరూ సుఖసంతో షాలతో, ఆయురారోగ్యాల తో, సిరిసంపదలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాణిక్ రావు పాల్గొన్నారు. సమాజానికి సేవ చేయడం గణనాథునికి సమర్పించే గొప్ప భక్తి ఇలాంటి పవిత్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్న నిర్వాహకులకు నాహృదయ పూర్వక అభినందనలు అన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు, మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్, కౌన్సిలర్ లు అబ్దుల్లా, మహిపాల్, గౌస్ గోరి, పాండు, నాయకులు చిన్న రెడ్డి, అనుషమ్మ, గణేష్, సిరాజ్, చంద్రయ్య, ఇస్మాయిల్, పాండు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# కల్హేర్‌లో గణేష్ నిమజ్జనంపై పోలీసుల కఠిన హెచ్చరికలు

## - భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం

## జరుపుకోవాలి: ఎస్ఐ రవిగౌడ్




**కల్హేర్, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి):**

గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని కల్హేర్ ఎస్ఐ రవిగౌడ్ గణేష్ ఉత్సవ నిర్వాహకులకు సూచించారు. నిమజ్జనం సందర్భంగా డీజేలకు ఎలాంటి అనుమతి లేదని స్పష్టం చేశారు.ఎవరైనా నిర్వాహకులు డీజే కోసం ముందస్తుగా డబ్బులు చెల్లించి ఉంటే పోలీసులను సంప్రదించాలని, సంబంధిత డీజే నిర్వాహకుల నుంచి ఆ మొత్తాన్ని తిరిగి ఇప్పించేలా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు. నిమజ్జన ఊరేగింపు సమయంలోగానీ, గణేష్ మండపాల వద్దగానీ డీజే ఏర్పాటు చేస్తే డీజేను సీజ్ చేయడంతో పాటు నిర్వాహకులు, డీజే యజమానిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.అలాగే నిమజ్జనం సందర్భంగా మండపాల వద్ద మద్యం సేవించి న్యూసెన్స్‌కు పాల్పడినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రవిగౌడ్ హెచ్చరించారు. గణేష్ ఉత్సవాలను ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరిస్తూ సోదరభావంతో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా నిర్వహించాలని కోరారు.

---

# పొదుపే మహిళల ఆర్థిక బలం.. స్వయం ఉపాధితో స్వావలంబన సాధించాలి . రాష్ట్ర ఆర్పీ సంధ్యారాణి

## - బీబీపేటలో స్వయం సహాయక సంఘాల మహిళలకు శిక్షణ .

## - పొదుపుతో కుటుంబానికి అండ..

## రుణాలతో స్వయం ఉపాధికి బాట. ఏపిఎం వంశీకృష్ణ





**కల్హేర్, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి):**

కల్హేర్ మండలం బీబీపేట గ్రామంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్పీ సంధ్యారాణి మాట్లాడుతూ మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా క్రమం తప్పకుండా పొదుపు చేయడంతో పాటు స్వయం ఉపాధి రంగాల్లో రాణించి ఆర్థిక స్వావలంబన సాధించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న రుణ సదుపాయాలను సద్వినియోగం చేసుకొని కుటుంబ ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.ఏపీఎం వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రతి మహిళ పొదుపును జీవితంలో ఒక అలవాటుగా చేసుకోవాలని సూచించారు. క్రమబద్ధమైన పొదుపు తమ కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచే 'మినీ బ్యాంకు' వంటిదని తెలిపారు. సంఘాలకు సంబంధించిన పొదుపు, లావాదేవీలు, ఖర్చులను సక్రమంగా నిర్వహిస్తూ, అవసరమైన చెల్లింపులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. స్వయం సహాయక సంఘాలు, శ్రీశక్తి నిధులను సద్వినియోగం చేసుకొని కుటుంబాలను అభివృద్ధి పథంలో నడిపించాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు అందిస్తున్న ప్రతి సహాయ సహకారాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని వంశీకృష్ణ సూచించారు. మహిళా సంఘాలు ఇతర సంఘాలకు ఆదర్శంగా నిలిచేలా క్రమశిక్షణతో పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం వంశీకృష్ణ, సీఏ అపర్ణ, సంబంధిత అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వట్పల్లిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

## - ప్రతి అర్హత కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనం అందించడమే ప్రభుత్వ లక్ష్యం



**వట్పల్లి, ప్రజా జ్యోతిసెప్టెంబర్ 18)**

వట్పల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలానికి మొత్తం 9,348 స్మార్ట్ రేషన్ కార్డులు అందగా, అర్హులైన కార్డుదారులకు వాటిని పంపిణీ చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వట్పల్లి గ్రామానికి చెందిన కార్డుదారులు పాల్గొని స్మార్ట్ రేషన్ కార్డులను స్వీకరించారు. రేషన్ కార్డు ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న నిత్యావసర సరుకులు, సంక్షేమ పథకాల ప్రయోజనాలు మరింత పారదర్శకంగా అందే అవకాశం ఉందని పలువురు పేర్కొన్నారు. "ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా చర్యలు తీసుకోవాలి. రేషన్ కార్డు కేవలం ఆహార భద్రతకు మాత్రమే కాకుండా, అర్హత కలిగిన కుటుంబాలకు వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించేందుకు కీలక ఆధారంగా నిలుస్తుంది. అర్హులైన ఒక్క కుటుంబం కూడా ప్రభుత్వ ప్రయోజనాలకు దూరం కాకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి" అని కార్యక్రమంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎఫ్ఎస్సీ డీలర్ శ్రీమతి పుష్పలత, ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీ కాచూర్ రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీ ఈశ్వరయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీ వజనాల విశ్వాస్, వట్పల్లి గ్రామ సర్పంచ్ శ్రీ రవీందర్,ఎంఆర్ ఓ జంగేశ్వర్,గిర్దావర్ రామచందర్, నాగరాజుకార్డుదారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధుల సంక్షేమం.. విద్యార్థులకు న్యాయ అవగాహన

## - నెస్ట్ వృద్ధాశ్రమంలో వృద్ధుల యోగక్షేమాలపై ఆరా

## - గరుడ కళాశాలలో విద్యార్థులకు చట్టాలు, హక్కులపై అవగాహన





**అమీన్‌పూర్(ప్రజాజ్యోతి)సెప్టెంబర్ 18:**

వృద్ధుల సంక్షేమం, విద్యార్థుల్లో చట్టాలపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి బి. సౌజన్య అమీన్‌పూర్‌లో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు, నెస్ట్ వృద్ధాశ్రమాన్ని సందర్శించి వృద్ధుల యోగక్షేమాలను తెలుసుకున్న ఆమె.. గరుడ జూనియర్ కళాశాలలో నిర్వహించిన న్యాయ అవగాహన కార్యక్రమంలో విద్యార్థులకు చట్టపరమైన హక్కులు, బాధ్యతలపై అవగాహన కల్పించారు. అమీన్‌పూర్ శ్రీవాణి నగర్‌లోని నెస్ట్ వృద్ధాశ్రమాన్ని సందర్శించిన సౌజన్య వృద్ధులతో ఆప్యాయంగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమంలో వృద్ధులకు అందుతున్న ఆహారం, వసతులు, వైద్య సదుపాయాలు, పరిశుభ్రత, భద్రత తదితర అంశాలను పరిశీలించారు. వృద్ధులకు ఎదురయ్యే న్యాయపరమైన సమస్యల పరిష్కారానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉందని తెలిపారు. అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. వృద్ధులను గౌరవించడం, వారి పట్ల ప్రేమాభిమానాలతో వ్యవహరించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్న ఆమె.. ఆశ్రమంలో నివసిస్తున్న వృద్ధుల సంక్షేమంపై నిర్వాహకులు నిరంతరం దృష్టి సారించాలని సూచించారు. అనంతరం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గరుడ జూనియర్ కళాశాలలో నిర్వహించిన న్యాయ అవగాహన కార్యక్రమంలో ఆమె విద్యార్థులతో మాట్లాడారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, చట్టపరమైన రక్షణలు, పౌరుల బాధ్యతలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన పెంపొందించుకుంటే బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగవచ్చని తెలిపారు. లోక్ అదాలత్‌లు, మధ్యవర్తిత్వం ద్వారా వివాదాల పరిష్కారం, అర్హులకు ఉచిత న్యాయ సహాయం వంటి అంశాలను వివరించారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, తెలియని లింకులు, ఓటిపి లు, పాస్‌వర్డ్‌లు, వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. మహిళలు, బాలల రక్షణ చట్టాలు, బాల్య వివాహాల నిరోధం, బాలల హక్కులు, మహిళలపై హింస నివారణతో పాటు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అమీన్‌పూర్ ఎస్ఐ ప్రభాకర్ పోలీస్ సేవలు, నేరాల నివారణలో విద్యార్థుల పాత్రను వివరించగా, న్యాయవాది మాణిక్ యాదవ్ న్యాయపరమైన అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమాల్లో వృద్ధాశ్రమ నిర్వాహకులు, సిబ్బంది, గరుడ జూనియర్ కళాశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సిబ్బంది జీతాల సమస్యను పరిష్కరించండి

## - మున్సిపల్ శాఖ కార్యదర్శికి జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్ధన్ వినతి




**జిన్నారం(ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 18:**

జిన్నారం మున్సిపాలిటీలో పనిచేస్తున్న వివిధ విభాగాల సిబ్బందికి పెండింగ్‌లో ఉన్న వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని, ఇకపై నెలనెలా జీతాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ పాలకవర్గం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీదేవికి మున్సిపల్ చైర్మన్ నకిర్తి జనార్ధన్ ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు మెమోరాండం అందజేశారు.జిన్నారం మున్సిపాలిటీలో పారిశుధ్యం, కార్యాలయ నిర్వహణ, ఇతర విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వేతనాలు సకాలంలో అందక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పాలకవర్గం కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లింది. వేతనాల చెల్లింపులో జాప్యం కారణంగా సిబ్బంది కుటుంబ అవసరాలను తీర్చుకోవడంలో ఇబ్బందులు పడుతున్నారని వివరించింది.పెండింగ్‌లో ఉన్న జీతాలను తక్షణమే విడుదల చేయడంతో పాటు ప్రతి నెలా నిర్ణీత సమయంలో వేతనాలు అందేలా శాశ్వత పరిష్కారం చూపాలని కోరింది. మున్సిపాలిటీ రోజువారీ కార్యకలాపాలు సజావుగా సాగడంలో సిబ్బంది కీలకంగా పనిచేస్తున్నారని, వారి సమస్యలను విస్మరించకుండా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేసింది.ఈ సందర్భంగా చైర్మన్ నకిర్తి జనార్ధన్ మాట్లాడుతూ.. మున్సిపల్ సిబ్బంది సమస్యలను పాలకవర్గం తీవ్రంగా పరిగణిస్తోందన్నారు. సిబ్బందికి పెండింగ్ వేతనాలు అందేలా ప్రభుత్వ స్థాయిలో సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. వేతనాల కోసం సిబ్బంది ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.మెమోరాండంపై స్పందించిన మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీదేవి.. సమస్యను పరిశీలించి వేతనాల చెల్లింపునకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు చైర్మన్ తెలిపారు.చైర్మన్ తో పాటు కౌన్సిలర్ మహేష్, జిన్నారం మాజీ ఉపసర్పంచ్ శంకరప్ప, బీఆర్ఎస్ నాయకుడు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నల్ల వాగు ప్రాజెక్ట్ నీటిలో మహిళా శవం గుర్తింపు

## - ఆచూకీ తెలిసిన వారు పోలీసులకు సమాచారం ఇవ్వాలి





**కల్హేర్ , సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి):**

సంగారెడ్డి జిల్లా లోని సిర్గాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నల్లవాగు ప్రాజెక్ట్ తూమ్ గేట్ సమీపంలోని చెరువులో గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. మృతురాలి వయస్సు సుమారు 45 నుంచి 55 సంవత్సరాల మధ్య ఉంటుందని పేర్కొన్నారు.మృతురాలి గుర్తింపు కోసం పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి: రెండు చేతుల మణికట్టు పైభాగంలో పచ్చబొట్లు ఉన్నాయి. పింక్ రంగు జాకెట్, ఆకుపచ్చ రంగు చీర, పసుపు రంగు లంగా ధరించి ఉంది. మెడలో బంగారు రంగు తాడు ఉంది. కుడి చేతి మణికట్టు వద్ద ఎరుపు రంగు దారం ఉంది. కాళ్లకు మెట్టెలు లేవని పోలీసులు తెలిపారు.ఈ వివరాలతో ఎవరికైనా తమ కుటుంబ సభ్యురాలు లేదా బంధువు ఆచూకీకి సంబంధించి సమాచారం ఉంటే, అలాగే ఏదైనా మిస్సింగ్ కేసు నమోదై ఉంటే, వెంటనే సిర్గాపూర్ పోలీసులను సంప్రదించాలని కోరారు.

**పోలీస్ స్టేషన్ సంబంధించిన నంబర్లు**

**ఎస్సై , సిర్గాపూర్: 8712656759**

**సిర్గాపూర్ పోలీస్ స్టేషన్: 8712661857**